సమకాలీన ప్రపంచం

1. మార్కు ప్రశ్నలు

1. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

జ।। ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్‌ని ఓ బోస్నియన్ సెర్బ్ హత్య చేశాడు. దీనిపై విచారణ జరిపించాల్సిందిగా ఆస్ట్రియా సెర్బియాను కోరింది. అయితే సెర్బియా దీనిపై స్పందించకపోవడంతో సెర్బియాపై july 28, 1914న ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది. ఇదే మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

2. నానాజాతి సమితి రూప శిల్పి ఎవరు?

జ।। నానాజాతి సమితి రూపశిల్పి ఉడ్రోవిల్సన్

3. డ్యూమా అంటే ఏమిటి?

జ।। రష్యా జాతీయ అసెంబ్లీని డ్యూమా అంటారు.

4. బాల్కన్ సమస్య అంటే ఏమిటి?

జ।। టర్కీ సుల్తాన్ పాలన ఉన్న బాల్కన్ దేశాల్లో క్రైస్తవులు స్వాతంత్ర్యం కోసం తిరుగుబాటు చేశారు. దీన్నే బాల్కన్ సమస్య అంటారు.

5. U. S. S R అంటే ఏమిటి?

జ।। రష్యా విప్లవానాంతరం ఏర్పడిన రష్యా సమాఖ్య 'యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ సోవియట్ రిపబ్లిక్'

6. లెనిన్ అసలు పేరేమిటి?

జ।। లెనిన్ అసలు పేరు 'వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉలియనోవ్'

7. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ సమితి?

జ।। నానాజాతి సమితి (1920)

2 మార్కుల ప్రశ్నలు

1. బాల్కన్ సమస్య మొదటి ప్రపంచ యుద్ధానికి ఏ విధంగా కారణమైంది?

జ. 1. బాల్కన్ దీవులలో బోస్నియో, సెర్బియా, రుమేనియా, అల్జీరియా, మాంటెనాగ్రో దేశాలు ఉన్నాయి. వాటిపై టర్కీ సుల్తాన్ అధిపత్యం ఉండేది.

2. బాల్కన్‌లో క్రైస్తవులకు ముస్లింలతో సమాన హక్కులులేవు.

3. సెర్బియన్లు, రుమేనియన్లు టర్కీసుల్తాన్ నుంచి స్వాతంత్ర్యం పొందారు. మిగిలిన వారు స్వాతంత్ర్యం కోసం ఉద్యమం ప్రారంభించారు.

4. రష్యన్లు యీ ఉద్యమకారులకు సహకరించారు. వారు అఖిల స్లావ్ ఉద్యమాన్ని

ప్రోత్సహించారు.

5. దురాక్రమణ పూరిత సెర్బియా జాతీయవాదిన్ని ఆస్ట్రియా, హంగరీలు సవాలు చేశాయి. చివరకు ఈ సంఘటనలన్నీ మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీశాయి.

2. నానాజాతి లక్ష్యాల్ని పేర్కొనండి?

జ. మొదటి ప్రపంచ యుద్ధానంతరం 1920లో నానా జాతీసమితి ఏర్పాటైంది.

లక్ష్యాలు:

1. అంతర్జాతీయ సహకారాన్ని మరింత సమర్థవంతంగా పెంపొందించడం
2. అంతర్జాతీయ శాంతి భద్రతలను సాధించడం
3. నిరాయుధీకరణను సాధించడం
4. అంతర్జాతీయ వివాదాలను సామరస్యంగా, స్నేహపూర్వకంగా పరిష్కరించడం మొదలైనవి.

3. రహస్య కూటాలు / ఒప్పందాలు గురించి రాయండి?

జ. మొదటి ప్రపంచ యుద్ధానికి కారణమైన వాటిలో రహస్య ఒప్పందాలను కుదుర్చుకోవటం ఒకటి.

1. ఫ్రాంకో – ప్రష్యన్ యుద్ధం తరువాత చాలా యూరోపిన్ దేశాలు తమ స్వాతంత్ర్యంతో పాటు, వాణిజ్య ఆర్థికపరమైన ప్రయోజనాలు కాపాడుకోవడానికి రహస్య ఒప్పందాలు కుదుర్చుకొని కూటములుగా ఏర్పడ్డాయి.
2. దానిలో భాగంగా జర్మనీ 1879 లో ఆస్ట్రియా హంగేరితో కలిసి ద్వంద్వ కూటమిని ఏర్పాటు చేసింది. 1882లో ఇటలీ ఈ కూటమిలో చేరడంతో ఇది త్రైపాక్షిక కూటమిగా మారింది.
3. దీనికి వ్యతిరేకంగా ఇంగ్లాండు, రష్యా, ఫ్రాన్స్‌లు, త్రైపాక్షిక ఒడంబడిక (లేదా) 2వ త్రైపాక్షిక కూటమిగా ఏర్పడ్డాయి.

4. మొదటి ప్రపంచ యుద్ధ ఫలితాలు ఏవి?

జ. 1. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ చిత్తుగా ఓడిపోయింది. జర్మనీ రాజైన రెండవ విలియం కైజర్ జర్మనీని వదిలి హాలెండుకు పారిపోయాడు.

2. జర్మనీలో సామ్యవాద రిపబ్లిక్‌ను ఏర్పాటు చేశారు.
3. యుద్ధానంతరం పారిస్‌లో శాంతి సదస్సు నిర్వహించారు.
4. ఈ యుద్ధంలో 10 మిలియన్ల మంది మరణించారు. సుమారు 6 మిలియన్ల మంది గాయపడ్డారు. అపార ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి. పలు దేశాల్లో పరిశ్రమలు దెబ్బతిన్నాయి. నిరుద్యోగ సమస్య పెరిగింది.

4 మార్కుల ప్రశ్నలు

1. మొదటి ప్రపంచ యుద్ధానికి కారణాలు ఏవి?

జ. 1. దూరక్రమణ పూరితమైన జాతీయవాదం! వలసరాజ్యాల పట్ల ఉన్న పేరాశ. వీటి కారణంగా దేశాల మధ్య పరస్పర సంఘర్షణలు చోటు చేసుకొన్నాయి.

2. యూరప్ దేశాలు తమ స్వాత ంత్ర్యంతో పాటు వాణిజ్య, ఆర్థిక పరమైన ప్రయోజనాలు కాపాడుకోవడానికి రహస్య ఒప్పందాలు కుదుర్చుకొన్నాయి.

3. సైనికవాదం: ఓ యూరప్ రాజ్యం మీద మరో రాజ్యానికి అనుమానం పెరిగిపోవడంతో ప్రతి దేశమూ సైన్యాన్ని పటిష్టం చేసుకోవాల్సి వచ్చింది. ఇది మారణాయుధాల సృష్టికి దారితీసింది.

4. ఆర్థికపరమైన శత్రుత్వం: 19వ శతాబ్దం చివర్లో, 20వ శతాబ్దం ప్రారంభంలో ముడి పదార్థాల సమీకరణ, యూరప్ రాజ్యాల మధ్య రాజకీయ పరమైన ఉద్రిక్తతలకు, సంఘర్షణలకు మూలమైంది.

5. **ఫ్రెంచి ప్రతీకారేచ్ఛ:** ఫ్రాన్స్ తాను పోగొట్టుకున్న ప్రాంతాలని తిరిగి పొందటానికై ప్రతీకారేచ్ఛతో ఉంది. ఇటువంటి సమయంలో ఆంగ్లో – ఫ్రెంచ్ దేశాల మధ్య మైత్రి ఏర్పడింది.

6. **బాల్కన్ రాజకీయాలు:** ప్రతీ యూరప్ రాజ్యం పైనా బాల్కన్ రాజకీయాలు ప్రభావం చూపాయి. ఈ ప్రభావం యూరప్ దేశాల మధ్య విభేదాలకు దారితీసింది.

7. **వార్తా ప్రతికల ప్రచార దాడి:** జర్మనీ పత్రికల వైఖరి, ఇంగ్లాండుకు, జర్మనీకి మధ్య ఉద్రిక్తతలను సృష్టించింది. అలాగే ఇతర ప్రపంచ దేశాల పత్రికలు వివిధ దేశాల మధ్య వైషమ్యాలను నెలకొల్పాయి.

8. **తక్షణకారణం :** ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండును బోస్నియన్ సెర్బ్ హత్య చేశాడు. దీనిపై విచారణ జరిపించాల్సిందిగా ఆస్ట్రియా సెర్బియాను కోరింది. అయితే సెర్బియా దీనిపై స్పందించకపోవడంతో సెర్బియాపై july 28, 1914న ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది. ఇదే మొదటి ప్రపంచ యుద్ధానికి దారితీసింది.

2. 1905 రష్యా విప్లవానికి దోహదం చేసిన కారణాలు ఏమిటి?

జ. 1905 రష్యా విప్లవానికి కారనాలు:

1. అవినీతిపరమైన ప్రభుత్వం: రష్యాను పాలించిన జార్ చక్రవర్తులు అవినీతి పరులు, ముఖస్తుతి చేసే ఉద్యోగుల మాటల్నే నమ్మేవారు. తత్ఫలింతగా కొన్ని అక్రమచర్యలకు ఒడిగట్టారు.

2. సమాజంలో అసంతృప్తి: రష్యాలో కులీనులు, మతాధికారులు అధికారాన్ని చెలాయించేవారు. రైతాంగం అష్టకష్టాలకు గురి అయ్యేవారు.

3. **జార్‌ల ఇష్టాయిష్టాలు:** జార్ చక్రవర్తులు అనాలోచితంగా సైన్యాన్ని ఉపయోగించి ప్రజలను క్రూరంగా అణచివేశారు.

4. **రెండవ నికోలస్ దురాగతాలు:** జార్ ప్రభువు రెండవ నికోలస్. ఇతను తన భార్య, రసపుటీన్ అనే సన్యాసి చెప్పిన చెప్పుడు మాటల వల్ల ప్రజలను హింసించాడు.
5. నిరంకుశ పాలనా సూత్రమే తన ధ్యేయమని రెండవ నికోలస్ ప్రకటించాడు.
6. **రాజకీయ పార్టీలు:** రాచరిక వాదుల, ఉదారవాదుల, సోషలిస్టు నాయకుల ఉమ్మడి లక్ష్యం జార్ పరిపాలన అంతమొందించడం.
7. **అధికార భాష:** రెండవ నికోలస్ ప్రభువు రష్యన్ భాషని అధికార భాషగా ప్రకటించి రష్యన్ కాని వారిని రెచ్చగొట్టాడు.
8. **రష్యా ఓటమి:** 1905లో చిన్న దేశమైన జపాన్ చేతిలో రష్యా ఓడిపోయింది. ప్రజలు ఈ అవమానాన్ని భరించలేక విప్లవానికి ఒడిగట్టారు.

3. వర్సెయిల్స్ సంధి షరతులు ఏమిటి?

జ।। 1918లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసింది. 1919లో వర్సెయిల్స్ రాజ ప్రసాదంలో సంధి షరతుల పత్రంపై జర్మనీ సంతకం చేసింది. అందులో ఉన్న షరతులు:

1. ప్రాదేశిక ఏర్పాట్లు:

- జర్మనీ అల్జీర్స్, లోరైన్ ప్రాంతాలను ఫ్రాన్సుకు అప్పగించింది.
- సార్‌బొగ్గు గనుల ప్రాంతాన్ని జర్మనీ 15సం।। పాటు ఫ్రాన్సుకు ఇచ్చుకోవలసి వచ్చింది.
- మార్మెడా వంటి కొన్ని చిన్న జిల్లాల్ని జర్మనీ బెల్జియంకు అప్పగించింది.
- జర్మనీ స్లెష్‌విగ్‌ను డెన్మార్క్ వదులుకొంది.
- బాల్టిక్ సముద్రంలోని డాంజిగ్ రేవు నానాజాతి సమితి పాలన కింద ఉంచేందుకు జర్మనీ అంగీకరించింది.

2. సైనిక పరమైన నిబంధనలు:

- జర్మనీ సైనికబలం లక్ష్యకు కుదించబడింది. జర్మనీకి జలాంతర్గాములు లేకుండా చేశారు. నిర్బంధ సైనిక పద్ధతిని, జర్మనీ రద్దు పరచుకోవాలి.

3. ఆర్థిక పరమైన నిబంధనలు: జర్మనీ 660 కోట్ల పౌండ్ల యుద్ధ నష్టపరిహారాన్ని 30 వాయిదాల్లో యుద్ధంలో నష్టపోయిన దేశాలకు ఇవ్వాలి. పది సంవత్సరాల పాటు ఫ్రాన్సు, బెల్జియం, ఇటలీ దేశాలకు జర్మనీ బొగ్గు సరఫరా చేయాలి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన సం॥
   ఎ) 1904 బి) 1924 సి) 1918 డి) 1914

2. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ రాజు
   ఎ) బిస్మార్క్ బి) విలియమ్-2 సి) నెపొలియన్ డి) మొదటి విలియం

3. పారిస్ శాంతి ఒప్పందం జరిగిన సం॥
   ఎ) 1914 బి) 1922 సి) 1919 డి) 1930

4. మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి
   ఎ) పారిస్ సంధి బి) వర్సెయిల్స్ సంధి సి) ఫ్రాంక్ ఫర్ట్ సంధి డి) ప్రేగ్ సంధి

5. వర్సెయిల్స్ సంధి జరిగిన సం॥
   ఎ) 1918 బి) 1920 సి) 1919 డి) 1917

6. నానాజాతి సమితి ప్రధాన కార్యాలయం
   ఎ) న్యూయార్క్ బి) వాషింగ్‌టన్ సి) పారిస్ డి) జెనీయా

7. రష్యాను పరిపాలించిన చివరి చక్రవర్తి
   ఎ) నికొలస్-I బి) నికొలస్-II సి) అలెగ్జాండర్-I డి) అలెగ్జాండర్-II

8. బోల్షివిక్ పార్టీ స్థాపకుడు
   ఎ) స్టాలిన్ బి) బిస్మార్క్ సి) లెనిన్ డి) బ్రిజ్నావ్

9. రష్యాలో బోల్షివిక్ విప్లవం జరిగిన సం॥
   ఎ) 1905 బి) 1917 సి) 1925 డి) 1935

10. మొదటి ప్రపంచయుద్ధం నుంచి తప్పుకున్న దేశం
    ఎ) అమెరికా బి) టర్కీ సి) ఇటలీ డి) రష్యా

11. యూరప్‌లో పారిశ్రామికీకరణ సాధించిన మొదటి దేశం
    ఎ) జర్మనీ బి) ఇంగ్లాండ్ సి) ఫ్రాన్స్ డి) ఇటలీ

12. 1931లో మంచూరియాపై దండెత్తిన దేశం.
    ఎ) చైనా బి) ఇండోనేషియా సి) జపాన్ డి) ఫ్రాన్స్

13. మెన్షివిక్‌ల నాయకుడు
    ఎ) లెనిన్ బి) కరెన్‌స్కీ సి) గాహెన్ డి) రస్‌పుటిన్

14. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తేది.
    ఎ) 1914 జులై 28 బి) 1914 జున్ 28 సి) 1914 ఆగస్ట్ 28 డి) 1914 సెప్టెంబర్ 28

15. ఇస్క్రా పత్రిక సంపాదకుడు

ఎ) బిస్మార్క్ బి) స్టాలిన్ సి) లెనిన్ డి) హిట్లర్

16. బోల్షివిక్ పార్టీ స్థాపించిన సం॥

ఎ) 1901 బి) 1902 సి) 1904 డి) 1903

17. రష్యాలో జాతీయ అసెంబ్లీని ఏమంటారు

ఎ) రీచ్‌స్టాగ్ బి) డ్యూమా సి) జార్‌లు డి) నెస్సెట్

18. రష్యాలో బానిసత్వాన్ని రద్దుచేసిన జార్

ఎ) నికోలస్-I బి) నికోలస్-II సి) అలెగ్జాండర్-III డి) అలెగ్జాండర్-II

జవాబులు

1. డి 2. బి 3. సి 4. బి 5. సి 6. డి 7. బి 8. సి 9. బి 10. డి 11. బి 12. సి 13. బి 14. ఎ 15. సి 16. డి 17. బి 18. డి

ఖాళీలను పూరించండి

1. వర్సయిల్స్ సంధి మిత్రరాజ్యాలకు ..... మధ్య జరిగింది.
2. ఇస్క్రా పత్రిక సంపాదకుడు .....
3. 1894లో విధ్వంసవాదులు హత్య చేసిన జార్.....
4. లెనిన్ అసలు పేరు.....
5. సింహాసనాన్ని వదిలిపెట్టిన చివరి జార్ .....
6. నానాజాతి సమితి రూపశిల్పి .....
7. రష్యా పార్లమెంట్‌ను ..... అంటారు.
8. రవి అస్తమించని సువిశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసింది. .....
9. U. S. S. R పూర్తిరూపం .....
10. మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి.....
11. బానిసలను బంధ విముక్తి చేసిన జార్ .....
12. బెర్లిన్ మహాసభ జరిగిన సం॥ .....
13. బోల్షివిక్‌ల నాయకుడు .....
14. మెన్షివిక్‌ల నాయకుడు .....
15. జపాన్ మంచూరియాపై దండెత్తిన సం॥ .....

జవాబులు

1. జర్మనీ 2. లెనిన్ 3. అలెగ్జాండర్-III 4. వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉలియనోవ్ 5. నికొలస్-II

6. ఉడ్రోవిల్సన్ 7. డ్యూమా 8. బ్రిటన్ 9. యూనియన్ ఆఫ్ సోషలిస్ట్ సొవియట్ రిపబ్లిక్
10. వర్సెయిల్స్ 11. అలెగ్జాండర్–II 12. 1878 13. లెనిన్ 14. కరన్‌స్కీ 15. 1931

జతపరచండి

1. కెరెన్ స్కీ	( )	ఎ) అధమ సన్యాసి
2. లెనిన్	( )	బి) బోల్షివిక్ పార్టీ
3. డ్యూమా	( )	సి) అమెరికా
4. రస్‌పుటిన్	( )	డి) మెన్షివిక్ పార్టీ
5. ఉడ్రో విల్సన్	( )	ఇ) రష్యా జాతీయ అసెంబ్లీ

జవాబులు

1. డి 2. బి 3. ఇ 4. ఎ 5. సి

2.

1. జార్	( )	ఎ) రష్యాలో చివరి జార్
2. ఉడ్రోవిల్సన్	( )	బి) రష్యాలో (9 జనవరి, 1905)
3. రక్త పంక్తిల ఆదివారం	( )	సి) రష్యారాజు
4. నికోలస్–II	( )	డి) బాల్కన్ రాజ్యాధినేత
5. టర్కీ సుల్తాన్	( )	ఇ) నానాజాతి సమితి

జవాబులు

1. సి 2. ఇ 3. బి 4. ఎ 5. డి

3.

1. రష్యా విప్లవం	( )	ఎ) 1917
2. మొదటి ప్రపంచయుద్ధం	( )	బి) 1919
3. నానాజాతి సమితి స్థాపన	( )	సి) 1914
4. వర్సెయిల్స్ సంధి	( )	డి) 1905
5. రష్యాలో బోల్షివిక్ విప్లవం	( )	ఇ) 1920

జవాబులు

1. డి 2. సి 3. ఇ 4. బి 5. ఎ